# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 117 క్రిష్ణా, గురువారం 22 - 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-







## అనకాపల్లి: చంద్రబాబు, మిట్టల్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ఔజుఖీ) సదస్సులో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ స్టీల్ దిగ్గజం లక్ష్మీ మిట్టల్?తో ప్రత్యేక భేటీ చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడానికి వివిధ పారిశ్రామిక నేతలతో జరుగుతున్న చర్చల క్రమంలో, ఈ సమావేశంలో సీఎం మరియు మిట్టల్ ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ భేటీతో అనకాపల్లిలో మంచి రోజుల కాంక్షలకు దారి తీయబడినట్లుగా సూచనలున్నాయి.అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్?తో సమావేశమై అనకాపల్లిలో ఏర్పాటు చేయనున్న భారీ స్టీల్ ప్లాంట్ పై ప్రణాళికలు సమీక్షించారు. ఈ భేటీలో ఆర్సెల్లార్ మిట్టల్ జజూా ఆదిత్య మిట్టల్, రాష్ట్ర మంత్రులు లోకేష్ మరియు టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. చర్చలలో ప్రాజెక్ట్ యొక్క పురోగతి, ముఖ్యంగా తొలి దశలో సుమారు రూ. 60,000 కోట్ల పెట్టుబడితో ఏర్పడనున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పై దృష్టి సారించబడింది.ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అనుమతుల పరిణామాలు, భూసేకరణ అంశాలను లక్ష్మీ మిట్టల్ సమక్షంలో అధికారులు సమీక్షించారు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 15లోకి అనుమతులు, భూసేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ తేదీ తర్వాతే అనకాపల్లిలో ప్లాంట్ నిర్మాణం ప్రారంభించాలని నిర్ణయించారు. సీఎం చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన అన్ని సహకారాలు, అనుమతులలో ఏ విధమైన జాప్యం కలగనిచ్చవద్దని స్పష్టం చేశారు.అదనంగా, ప్రభుత్వం తక్షణమే కేంద్రం నుండి అవసరమైన అనుమతులు పొందేలా మంత్రి లోకేష్, టీజీ భరత్ పర్యవేక్షణలో చర్యలు చేపట్టేలా సూచించారు. ఆదిత్య మిట్టల్ తెలిపిన వివరాల ప్రకారం, మంత్రి లోకేష్ ప్లాంట్ నిర్మాణం అంశాన్ని క్రమానుగతంగా పర్యవేక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి లక్ష్మీ మిట్టల్?కు పూర్తి వివరాలు అందించారు.

## దావోస్ వేదికగా ఏపీ ముఖచిత్రం మార్చే ప్రణాళికలు:
## గూగుల్ రాకతో టెక్ విప్లవం, అమరావతికి పునర్వైభవం!

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తుపై తన గట్టి సంకల్పాన్ని చాటిచెప్పారు. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని పక్కాగా అమలు చేయడం వల్ల వ్యవసాయ రంగం రూపురేఖలు మారుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను సామాన్య రైతుకు చేరువ చేయడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని, చిత్తశుద్ధితో అడుగులు వేస్తే ఎటువంటి కష్టమైన లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.

రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెంచే క్రమంలో విశాఖపట్నం వేదికగా గూగుల్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడం ఒక చారిత్రాత్మక విజయమని చంద్రబాబు కొనియాడారు. ఈ భారీ ప్రాజెక్టును సాధించడంలో ఐటీ శాఖ మంత్రి లోకేశ్ చూపిన చొరవ, పట్టుదల ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో ఏపీ మళ్ళీ ప్రపంచ టెక్నాలజీ మ్యాప్?లో బలమైన స్థానాన్ని దక్కించుకుంటుందని, ఇది రాష్ట్ర యువతకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.


ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ మరియు అమ్మోనియా వంటి స్వచ్ఛ ఇంధన వనరుల గురించి చర్చ జరుగుతోందని, అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం అడుగు ముందుకేసి ఉత్పత్తి దిశగా కార్యాచరణ మొదలుపెట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. పర్యావరణ హితమైన ఇంధన వనరుల కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నామని



చెప్పారు. భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన ఇంధన భద్రత కల్పించడమే లక్ష్యంగా అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నామని, తద్వారా పారిశ్రామికంగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన వెల్లడించారు. చివరిగా, ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన అమరావతి రాజధాని నిర్మాణంపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని నగరాన్ని కేవలం పరిపాలనా కేంద్రంగానే కాకుండా, ప్రపంచం గర్వించేలా ఒక అద్భుతమైన మహానగరంగా తీర్చిదిద్దుతున్నామని పునరుద్ఘాటించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు, పర్యావరణ హితమైన కట్టడాలతో అమరావతి మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రగతి ప్రయాణం కొనసాగుతుందని ఆయన దావోస్ సాక్షిగా స్పష్టం చేశారు.

## మార్కెట్ విలువ పెంపుపై సబ్ రిజిస్ట్రార్లు తర్జనభర్జన

**ఏడాది క్రితమే ఒకసారి పెంచిన కూటమి ప్రభుత్వం**
**ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నాయంటున్న అధికారులు**
**మళ్లీ పెంచితే రిజిస్ట్రేషన్?లపై ప్రభావం**
**అధికారుల మల్లగుల్లాలు**



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** భూముల మార్కెట్ విలువను పెంచేం దుకు రిజిస్ట్రేషన్? శాఖ సిద్ధమైంది. ఏడాది క్రితం ధరలను పెంచారు. మళ్లీ పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందంటూ సబ్? రిజిస్ట్రార్?లు మల్లగుల్లాలు పడుతున్నారు. భూముల మార్కెట్? విలువ పెంపుపై మార్గ దర్శకాల కోసం చూస్తున్నారు. భూముల మార్కెట్? విలువ పెంపును పట్టణాలకే పరిమితం చేయనున్నారు. అర్బన్? పరిధిలో పెంచాలంటూ రిజిస్ట్రేషన్? శాఖ ఉన్నతాధికా రులు మెమో జారీ చేశారు. జిల్లాలో భూములన్నీ ఏలూరు అర్బన్? డెవలప్?మెంట్? పరిధిలోకి వస్తున్నాయి. దీంతో కేవలం మున్సిపాలిటీలకు పరిమితం చేయాలా లేదంటే అర్బన్? డెవలప్?మెంట్? అథారిటీ మొత్తానికి అమలు చేయాలా అనే విషయం పై సబ్? రిజిస్ట్రార్?లలో సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ అయితే దీనికి తెరపడనుంది. రిజిస్ట్రేషన్? శాఖలో మాత్రం గ్రామీణ, అర్బన్? ప్రాంతాలుగానే పరిగణిస్తూ ఇప్పటి వరకు మార్కెట్? విలువను పెంచు తున్నారు. దీంతో ఈసారి పెంపు అనివార్య మైతే పట్టణ పరిధిలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. పట్టణాల్లో ఇప్పటికే అధిక ధరలు అమలులో ఉన్నాయి. రిజిస్ట్రేషన్?లు కావడం లేదంటూ సబ్?రిజిస్ట్రార్?లు బెంబేలెత్తిపోతున్నారు.

రోజువారీ లక్ష్యాలు

ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖలో రోజువారీ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. రిజిస్ట్రేషన్? డీఐజీ స్థాయి అధికారి సబ్? రిజిస్ట్రార్?లతో సంప్ర దించే పరిస్థితి నెలకొంది. ఫలితంగా రోజు వారీ ఆదాయంపై సబ్? రిజిస్ట్రార్?లు దృష్టి పెడుతున్నారు. అయినా సరే లక్ష్యాలను చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పట్టణాల్లో రిజిస్ట్రేషన్?లు తగ్గుము ఖం పట్టాయి. రియల్?ఎస్టేట్? అంతంతమా త్రంగానే ఉ ంటోంది. కేవలం వ్యక్తిగత నిర్మా ణాలు మాత్రమే చేపడుతున్నారు. పట్టణా ల్లో అపార్ట్?మెంట్లు నిర్మిస్తే అమ్మకాలు జరగడం లేదు. గతంలో భీమవరం పట్టణంలోనే అపార్ట్?మెంట్?లకు మంచి క్రేజ్? ఉండేది. ఇప్పుడది తగ్గింది. అన్ని పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో రిజిస్ట్రేషన్? అంతగా ఉండడం లేదు. చిన్నపాటి రిజిస్ట్రేషన్?లు మాత్రమే జరుగుతున్నాయి. గతంలో లేఖరులకు చేతినిండా పని ఉండేది. ఇప్పుడు వారికి పనితగ్గింది. సబ్? రిజిస్ట్రార్? కార్యాలయాల్లోనూ తాకిడి తగ్గింది. ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ ధరలు పెంచితే ఆ ప్రభావం రియల్? ఎస్టేట్?పై పడతుందని గుబులు చెందుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయకతప్పదంటూ సబ్?రిజిస్ట్రార్?లు ఒక నిర్ణయానికి వచ్చేశారు.

## మరో ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర,,, వైఎస్ జగన్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఏలూరు నియోజకవర్గం వైసీపీ నేతలతో సమావేశం సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ ప్రకటించారు. ఏడాదిన్నర కాలం ప్రజల్లోనే ఉంటానన్నారు. ఇక నుంచి ప్రతి శనివారం రోజున ఒక్కో నియోజకవర్గం నేతలతో భేటీ అవుతానని వైఎస్ జగన్ వెల్లడించారు. ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు.వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏమైనా చేయవచ్చనే అహంకారంతో ఉన్నారన్న వైఎస్ జగన్.. రాష్ట్రంలో ఎక్కడా పోలీస్ వ్యవస్థ కనిపించడం లేదని ఆరోపించారు. ఆరోగ్య శ్రీని కనుమరుగు చేశారని.. 108,104 వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి పాలనలో వ్యవసాయ రంగం నాశనమైందని ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత పెరిగిందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని అన్నారు.మరోవైపు 2017లోనూ వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారు. 2017లో ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించిన జగన్.. 13 జిల్లాల మీదుగా 3648 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర సాగించారు. ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టాలను వింటూ సుదీర్ఘ పాదయాత్ర సాగించారు వైఎస్ జగన్. అనంతరం 2019లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. ఏకంగా151 సీట్లలో విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టింది.అయితే 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీని మళ్లీ నిలబెట్టాలంటే.. పాదయాత్రే మార్గమని వైఎస్ జగన్ ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

## గుండ' కుటుంబానికి హోంమంత్రి పరామర్శ



**క్రైం కౌంటర్ న్యూస్,** శ్రీకాకుళం, జనవరి 21 టీడీపీ సీనియర్? నాయకులు, మాజీమంత్రి గుండ అప్పలసూర్య నారాయణ ఇటీవల కాలం చేసిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిని, వారి తనయులను ఓదార్చారు. అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి 'గుండ అప్పలసూర్యనారాయణ' అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.బార్? అసోసియేషన్? హాల్లో 'గుండ' చిత్రపటంశ్రీకాకుళం లీగల్? జనవరి21: జిల్లాకోర్టు బార్? అసోసియేషన్? హాల్లో మాజీమంత్రి, సీనియర్? న్యాయవాది గుండ అప్పలసూర్యనారాయణ చిత్రపటాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఇటీవల అప్పలసూర్య నారాయణ మృతి చెందిన నేపథ్యంలో ఆయన చిత్రపటం వద్ద బార్? అసోసియేషన్? అధ్యక్ష, కార్యదర్శులు తంగి శివప్రసాద్?, పిట్టా దామోదర్? తదితరులు బుధవారం నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. కోర్టు ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అప్పల సూర్యనారాయణ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన మృతి చెందడం తీరనిలోటని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరు కున్నారు. కార్యక్రమంలో సీనియర్? న్యాయవాదులు తర్లాడ రాధాకృష్ణ, వాన కృష్ణచంద్?, వై.మురళీమోహన్? రావు, నౌపడా విజయ్?కుమార్?, గెదల వాసుదేవరావు, కిల్లి మార్కండేయులు, డి.పార్థసారథి, పేరూరి నాగేశ్వర రావు, కింజరాపు శ్రీనివాసరావు, మామిడి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.గుండ' అజాతశత్రువు మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ మృతి చెందిన నేపథ్యంలో జిల్లా బీసీ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు బుధవారం సంతాపం తెలిపారు. అరసవల్లిలోని గుండ ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, వారి కుమారులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆగూరు ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ.. అప్పల సూర్యనారాయణ అజాత శత్రువుగా పేరుపొందారన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్ని సూర్యారావు, కొమ్ము రమణమూర్తి, బీవీ రమణ, వాన కృష్ణచంద్?, బీన ఢిల్లీశ్వరరావు, ఖాన్? తదితరులు పాల్గొన్నారు.

# అటల్ పెన్షన్ యోజన విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21, అసంఘటిత రంగంలో పనిచేసే కోట్లాది మంది కార్మికులకు వృద్ధాప్య భద్రతను అందిస్తున్న అటల్ పెన్షన్ యోజన (ఘ్రాా్) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మరికొన్ని సంవత్సరాలు పొడిగించనుంది.నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో, ఈ పథకాన్ని 2030--31 ఆర్థిక సంవత్సరం వరకు కొనసాగించడం కోసం ఆమోదం ఇచ్చారు. అలాగే, పథకంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి చేపట్టే ప్రచార కార్యక్రమాలకు అవసరమైన నిధుల మద్దతును కొనసాగించాలని కేబినెట్ నిర్ణయించింది.2015 మే 9న ప్రారంభమైన అటల్ పెన్షన్ యోజన, అసంఘటిత రంగ కార్మికులకు వృద్ధాప్యంలో స్థిరమైన ఆదాయాన్ని కల్పించడానికి రూపొందించబడింది. పథకంలో చేరిన వారు చెల్లించే నెలవారీ చందా ఆధారంగా, 60 ఏళ్ళ వయసు చేరిన తర్వాత నెలకు రూ.1,000 నుండి రూ.5,000 వరకు గ్యారంటీ పెన్షన్ పొందగలరు. కేంద్ర ప్రభుత్వం తెలిపినట్లుగా, దేశంలో పెన్షన్ కవరేజ్?ను విస్తరించడం, ఆర్థిక చేరికను బలోపేతం చేయడం, మరియు 'వికసిత భారత్ ఏ2047' లక్ష్య సాధనలో ఈ పథకం కీలకంగా నిలుస్తుంది.తాజా గణాంకాల ప్రకారం, 2026 జనవరి 19 నాటికి ఈ పథకంలో 8.66 కోట్లకు పైగా సభ్యులు చేరారు. అమలులో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి, మొత్తం నమోదుల్లో 70.44 శాతం వాటా వీటికి చెందింది. అలాగే, గత ఆర్థిక సంవత్సరం (2023--24) ముగింపు నాటికి కొత్తగా చేరే వారి సంఖ్యలో 24 శాతం వృద్ధి నమోదైనది, ఇది పథకానికి ఉన్న ప్రజాదరణను స్పష్టం చేస్తోంది.

# పసిడి పైపైకి..

## పది గ్రాముల బంగారం రూ.1.58 లక్షలు
## అదేబాటలో వెండి.. కిలో రూ.3.28 లక్షలు
## ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు



క్రైం కౌంటర్ న్యూస్,విజయనగరం, జనవరి 21 పసిడి ధర అమాంతం పెరిగిపోయింది. పది గ్రాముల 24 క్యారట్ల బంగారం ఏకంగా రూ.1,58,000కు చేరి ఆల్?టైం రికార్డు సృష్టించింది. గత నాలుగేళ్లతో పోల్చితే బంగారం ధర 200 శాతం పెరిగింది. 2020లో పదిగ్రాముల బంగారం రూ.40వేలు ఉండగా ప్రస్తుతం రెండింతల రెట్టింపు అయింది. బంగారం మీద పెట్టుబడి పెట్టినవారికి భారీగా కలిసొచ్చింది. రెండు నెలలుగా బంగారం ధర పెరుగుతూ ఉంది. గత ఏడాది జూలైలో పదిగ్రాముల ధర రూ.1,10,000 ఉండగా, రెండు నెలల్లో గ్రాముకు రూ.వెయ్యికిపైగా పెరిగింది. గత ఏడాది అక్టోబరు 20 నాటికి పది గ్రాములు రూ.1,30,000కి చేరింది. కొద్ది రోజులుగా హెచ్చుతగ్గుతూ ఉన్న బంగారం ధర ఈఏడాది ఒకటో తేదీ నుంచి గ్రాముకు రూ.500 వరకు పెరుగుతూ బుధవారం నాటికి పదిగ్రాములు 1,58,000 మార్కు దాటి తారాస్థాయికి చేరింది.– బంగారం బాటలో వెండి కూడా పయనిస్తోంది. కిలో వెండి ధర రూ.3,28,000కు చేరింది. ఏడాది కిందట కిలో వెండి రూ.90వేలు ఉండగా నాలుగురెట్లు ధర పెరిగింది. రానున్న రోజుల్లో బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్? మార్కెట్? వ్యాపారులు చెబుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో బులియన్? మార్కెట్?లో పెట్టుబడులు పెరగడం మూలంగా బం?గారం ధరలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.– జిల్లా కేంద్రమైన విజయనగరంలో 135 నగల షాపులు ఉండగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో మరో 323 షాపులు నడుస్తున్నాయి. విజయనగరం బులియన్? మార్కెట్? పసిడికు పెట్టిందిపేరు. నిత్యం కోట్ల రూపాయల్లో వ్యాపారం సాగుతుంది. దీంతో పెద్ద, పెద్ద షోరూంలు విజయనగరంలో వెలిశాయి. బొబ్బిలి, గజపతినగరం, ఎస్?.కోట, చీపురుపల్లి, రాజాం తదితర ప్రాంతాల్లోనూ బంగారం వ్యాపారం ఇటీవల కాలంలో జోరందుకుంది. జిల్లాలో నిత్యం రూ.2కోట్లు పైగా వ్యాపారం సాగుతుంది. ధరలు పెరుగుతుండటంలో వ్యాపారాలు సాగడం లేదని బంగారం వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల పెళ్లిళ్ల ముహూర్తాలు ఉండటంతో వ్యాపారాలు పెరిగే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు. ఇక బంగారం బాటలో వెండి కూడా ప్రయాణిస్తోంది. కిలో వెండి ధర రూ.3,28000లకు చేరింది. ఏడాది క్రితం కిలో వెండి రూ.90వేలు ఉండగా నాలుగురెట్లు పెరిగింది.ఒక్కరోజులోనే..– మంగళవారం పది గ్రాముల 24 క్యారట్ల బంగారం రూ.1,48,300 ఉండగా.. బుధవారం ఒక్కరోజే పదిగ్రాములపై రూ.9,500కుపైగా పెరిగింది. – ఇక వెండి మంగళవారం కిలో రూ.3 లక్షలు ఉండగా.. బుధవారం నాటికి రూ.3,24,000కి చేరింది. ఒక్కరోజులోనే కిలోకు రూ.24వేలు పెరిగింది.

# వెలుగు'లో చీకటి కోణం వలేటివారిపాలెంలోని వెలుగు కార్యాలయం

## వలేటివారిపాలెం, బడేవారిపాలెం సమాఖ్యల్లో వీవోఏల చేతివాటం
## ఇప్పటికే అకౌంటెంట్ సస్పెన్షన్
## ఫోర్జరీ సంతకాలు, నకిలీ రశీదులతో పెద్దఎత్తున నిధులు డ్రా
## వేతనాలు స్వాహా చేసిన సీసీలు
## ఉల్లాస్ నిధులు కూడా పక్కదారి
## కొన్నిచోట్ల బినామీ పేర్లతో స్వాహా చేసిన గ్రూపు లీడర్లు
## తాళ్లూరులోనూ భారీగా అక్రమాలు
## దారిమళ్లిన స్త్రీనిధి, సీఐఎఫ్‌నిధులు




వలేటివారిపాలెం/తాళ్లూరు, జనవరి 21 వెలుగులో అవినీతి కంపుకొడుతోంది. అనేక అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా ఆ శాఖ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రధానంగా స్త్రీని?ధికి సంబంధించి వీవోఏల సిఫార్సుల మేరకు రుణాల కోసం నిధులు మంజూరు చేస్తున్నారు. అయితే అవి పెద్దఎత్తున గోల్?మాల్? అవుతున్నాయి. ముఖ్యంగా తాళ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీవీపాలెం మండలంలో 1,089 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. అందులో 10,890 మంది సభ్యులున్నారు. 31 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. 28 మంది వీవోఏలు పనిచేస్తున్నారు. వెలుగులో పనిచేసే అకౌంటెంట్? తీర్మానాలు, బిల్లులు, రశీదులు లేకుండానే ఫోర్జరీ సంతకాలతో నకిలీ బిల్లులతో డబ్బులు డ్రా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఆదివారం సెలవు దినాలలో, పండుగ సమయాలలో మండల సమాఖ్య సమావేశాలు నిర్వహించినట్లు నకిలీ తీర్మానాలు, బిల్లులు పెట్టి రూ.18,73,264 స్వాహా చేసినట్లు డీఆర్?డీఏ అధికారులు గుర్తించి కొంతకాలం క్రితం చర్యలు తీసుకున్నారు. అవినీతి అంతటితో ఆగలేదు. గత ఏడాది బడేవారిపాలెంలోని ఒక గ్రామైక్య సంఘంలో ఓ గ్రూపు సభ్యులు బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికి సంబంధించి ప్రతినెలా చెల్లిస్తున్న ఈఎంఐను డ్వాక్రా లీడరు బ్యాంకుకు చెల్లించకుండా రూ.12లక్షలకుపైగానే సొంతానికి వినియోగించుకున్నట్లు అధికారుల విచారణలో తేలింది. వలేటివారిపాలెంలో ఒక గ్రామైక్య సంఘంలో వీవోఏ తమ డ్వాక్రా గ్రూపులోని సభ్యులకు తెలియకుండానే వాళ్ల ఫోర్జరీ సంతకాలతో సుమారు రూ.11 లక్షలు రుణం తీసుకొని బ్యాంకుకు చెల్లించలేదని అధికారుల విచారణలో తెలింది. 2024లో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జూన్?, జూలై నెలలకు ప్రభుత్వం నుంచి మంజూరైన వీవోఏల వేతనాలు రూ.2,24,000 అప్పటి వీవోఏలకు ఇవ్వలేదు. ప్రభుత్వం మారడంతో సీసీలు ప్రస్తుతం ఉన్న వీవోఏల పేరు మీదకు మార్చి స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'ఉల్లాస్? పథకం' కింద వీవోఏలకు మంజూరు చేసిన నిధులు సుమారు రూ.50వేలకుపైగానే వీవోఏలకు ఇవ్వకుండా పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. వలేటివారిపాలెం ఓ గ్రామైక్య సంఘంలోని డ్వాక్రా గ్రూపులో వెలుగు సీసీ తన అత్తను చేర్చి ఎస్?హెచ్?జీ రుణం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక సీసీ నకిలీ గ్రూపు తయారు చేసి ఎస్?హెచ్?జీ రుణం తీసుకున్నట్లు డ్వాక్రా గ్రూపుల్లో బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెలుగులో 'తిలాపాపం తలాపిడికెడు' అన్న చందంగా ఎవరి స్థాయిని బట్టి వాళ్లు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతికి పాల్పడిన అకౌంటెంట్?ను పదిరోజుల క్రితం సస్పెండ్? చేశారు. అయితే రికవరీలు ఏవి అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. వెలుగు కార్యాలయంలో రెండేళ్లలో సుమారు రూ.50 లక్షలకుపైగానే అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. రెండేళ్లలో అంత అవినీతి జరిగితే వైసీపీ ప్రభుత్వ హయంలో మిగిలిన మూడేళ్లలో ఎంత అవినీతి జరిగిందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

### సభ్యుల పేర్లతో రుణాలు తీసుకున్న వీవోఏలు

తాళ్లూరు మండలంలో స్త్రీనిధి ద్వారా ఇచ్చిన రుణాల్లో రూ.23,48,200 రికవరీ కాని బకాయిలు(ఎన్?పీఏ)ఉన్నాయి. మరో 15,31,948 రూపాయలు 90 రోజులలోపు చెల్లించాల్సిన బకాయిలుగా ఉన్నాయి. నాగంబొట్లపాలెం, దారంవారిపాలెం గ్రామాల్లో వీవోఏలు మహిళా సభ్యుల పేర్లతో రుణాలు తీసుకుని తిరిగి చెల్లించపోవడంతో మొండిబకాయిలుగా మిగిలిపోయాయి. స్త్రీనిధి నిధులు, సీఐఎఫ్? నిధులను దారిమళ్లించి దుర్వినియోగం చేశారని సభ్యులు ఆరోపిస్తున్నారు. కొంతమంది పొదుపు మహిళలకు అవసరం లేకపోవడంతో వారి పేర్లను గ్రూపు లీడ ర్లు, వీవోఏలు తీసుకుని వాడుకుని సక్రమంగా చెల్లించకపోవడం తో లక్షల్లో బకాయిలు పేరుకుపో యాయి. వాటిని చెల్లించని గ్రామసంఘాల సమైఖ్యలకు స్త్రీనిధి రుణాలు నిలిపివేశారు.

### వెలుగు అధికారుల ఉదాసీనత

ఒక్కో వీవోఏలో దాదాపు పది పొదుపు గ్రూపు సంఘాలు ఉన్నాయి. ఒక పొదుపు గ్రూపునకు చెందిన మహిళలు స్త్రీనిధి రుణం చెల్లించకపోవటంతో మొత్తం నిలిపివేయటంతో పొదుపు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాళ్లూరు మండలంలో అత్యధికంగా స్త్రీనిధి రుణాలు నాగంబొట్లపాలెం వీవో పరిధిలో రూ.7,99,348, వెలుగువారిపాలెం–2లో రూ.4,07,701, రమణాలవారిపాలెంలో రూ.2,37,217లు బీమ్?రామ్? వీవో పరిధిలో రూ.1,81,549, శ్రీలక్ష్మి వీవో పరిధిలో రూ.1,77,549, రాజశేఖరరెడ్డి వీవో పరిధిలో రూ.1,19,905లు, తాళ్లూరు–1లో రూ.1,08,190, విఠలాపురంలో రూ.1,04,773 స్త్రీ నిధి బకాయిలు చెల్లించలేదు. దీంతో ఈ గ్రూపుల మహిళలకు గతేడాది కాలంగా రుణం రుణాలు ఇవ్వటం లేదు. బకాయిలు తీసుకున్న మహిళల వద్ద నుంచి వసూలు చేయాల్సిన వీవోఏలు మిన్నకుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా వెలుగు అధికారులు సరిగా స్పందించటం లేదని సభ్యులు ఆరోపిస్తున్నారు. రుణాలు చెల్లించని వారిపట్ల, స్త్రీనిధి నిధులను దుర్వినియోగం చేసిన వారిపట్ల వెలుగు అధికారులు ఉదాశీనత వ్యవహిస్తున్నందునే పొదుపుసంఘాల లక్ష్యం నీరుగారిపోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21, ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో–టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్స్ఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు

# జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చొరవతో.. మహిళ నరకయాతనకు విముక్తి



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21, తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని విదేశాలకు వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన ఓ మహిళను సుమారు 18 ఏళ్ల తర్వాత సొంతూరికి చేర్చారు. మలేసియాలో 18 ఏళ్ల పాటు నరకయాతన అనుభవించిన మహిళకు.. ఆ వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించారు.బ్రతుకుతెరువు కోసం వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన తాడేపల్లిగూడెం మహిళను, మలేషియాలోని జనసైనికుల సహకారంతో వెతికి, చట్టపరమైన సమస్యలు పరిష్కరించి, ఆమెను తన కుమారులతో కలిసి సురక్షితంగా సొంతూరు తీసుకొచ్చారు.

దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తాడేపల్లిగూడెనికి చెందిన కుప్పు వెంకటరమణ అనే మహిళ 18 ఏళ్ల క్రితం పనికోసం మలేషియా వెళ్లారు. అయితే అక్కడకు వెళ్లిన తర్వాత ఆమెకు ఊహించని పరిస్థితులు ఎదురయ్యాయి. అక్కడి యజమానులు ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. సొంతూరికి తిరిగి వెళ్దామంటే పాస్?పోర్టు తీసుకుని భారతదేశానికి మళ్లీ రాకుండా అక్కడే నిర్బంధించారు.

దీంతో ఇన్నేళ్లుగా వెంకటరమణ అక్కడే వెట్టిచాకిరీ చేస్తూ నరకయాతన అనుభవించారు. అయితే తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ?కు ఈ విషయం తెలిసింది. దీంతో మలేషియాలోని ఎనచవతీతీచరచవతీతీచ జనసైనికుల ద్వారా వెంకటరమణను సొంతూరు చేర్చారు. సొంత ఖర్చులతో ఆమెను ఇంటికి చేర్చారు. దీంతో మహిళ కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన పనికి నెటిజన్లు కూడా అభినందిస్తున్నారు.

మరోవైపు జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గతంలోనూ పలువురికి సహాయపడ్డారు. పుట్టుకతోనే గుండెకు రంధ్రంతో జన్మించిన ఓ చిన్నారికి అండగా నిలిచారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చిన్నారికి ఆపరేషన్ చేయించారు. 10 లక్షల ఖర్చయ్యే ఆపరేషన్?ను స్విమ్స్ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి ఉచితంగా చేయించి, ఆ పసికందు ప్రాణాలు నిలబెట్టారు. దీంతో ఆ చిన్నారి కుటుంబసభ్యులు బొలిశెట్టికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రమాదంలో అమ్మానాన్నలను కోల్పోయిన ఓ బాలికకు కూడా అండగా నిలిచారు బొలిశెట్టి. అనాథగా మారిన చిన్నారి బాగోగుల కోసం.. తన జీతాన్ని విరాళంగా అందించారు. బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన పనికి పలువురు ప్రశంసలు కురిపించారు.

# కుమార్తె కనిపించడం లేదంటూ ఏడాదిగా పోలీసుల చుట్టూ తిరుగుతున్న దివ్యాంగుడు..

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21, నా కుమార్తె బతికి ఉందో.. చనిపోయిందో చెప్పండి సారూ అంటూ ఓ దివ్యాంగుడు పోలీసులను వేడుకుంటున్న వార్త ఇటీవల సోషల్ మీడియాలోనూ, ప్రధాన మీడియా సైట్లలోనూ వచ్చిన సంగతి తెలిసిందే. తన కుమార్తె కనిపించడం లేదని.. పోలీసులకు ఫిర్యాదు చేసి, ఏడాదిగా వారి చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని గుంటూరు జిల్లా ఆర్. అగ్రహారానికి చెందిన ఏసోబు అనే దివ్యాంగుడు ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం మీద ఏసోబు సోమవారం రోజున గ్రీవెన్స్?లో డీఎస్పీ అరవింద్?కు వినతి పత్రం కూడా సమర్పించారు.

2025 ఫిబ్రవరిలో ఇంటి నుంచి వెళ్లిపోయిన తన కుమార్తె ఇప్పటికీ కనిపించడం లేదని.. పోలీసులకు కంప్లైంట్ చేసినా పట్టించుకోవటం లేదని ఏసోబు వాపోయారు. తన కుమార్తె ఆచూకీ అడుగుతుంటే మాటిమాటికి పోలీస్ స్టేషన్?కు రావొద్దని అన్నారంటూ డీఎస్పీకి వినతి పత్రం అందించారు. తన కుమార్తె బతికుందా.. చనిపోయిందా అనేది చెప్పాలంటూ డీఎస్పీని వేడుకుంటూ కన్నీంటి పర్యంతమయ్యారు.అయితే ఈ ఘటనపై తాజాగా గుంటూరు పోలీసులు క్లారిటీ ఇచ్చారు. గుంటూరు ఈస్ట్ డీఎస్పీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. పోలీసుల వెల్లడించిన వివరాలు ప్రకారం.. ఏసోబు. భార్య అంజలి, కుమార్తె బ్లెస్సీతో కలిసి గుంటూరులోని నిమ్మలపేటలో నివసిస్తూ ఉండేవాడు. గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో భిక్షాటన ద్వారా జీవనం సాగించే ఏసోబు.. భార్య అంజలిని, కుమార్తె బ్లెస్సీ కూడా తనతో పాటు భిక్షాటన చేయాలంటూ ఒత్తిడి చేశాడు. దీనికి వారు అంగీకరించలేదు. ఫలితంగా కుటుంబంలో విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే 2025 ఫిబ్రవరి ఒకటో తేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అంజలి, తన కుమార్తె బ్లెస్సీతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయారు.ఆ తర్వాత ఏసోబు తన భార్య, కుమార్తె అదృశ్యమయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై లాలాపేట పోలీస్ స్టేషన్లో 2025 ఏప్రిల్ 22వ తేదీ రాత్రి 08.00 గంటలకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో భాగంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అదృశ్యమైన మహిళ, బాలిక ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. 2025



మే 8వ తేదీన అంజలి స్వయంగా పోలీస్ స్టేషన్ వచ్చి, తన భర్త తనను, తన కుమార్తెను భిక్షాటన చేయమని ఒత్తిడి చేయడంతో.. కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులకు తెలియజేశారు. ప్రస్తుతం తన కుమార్తెను చక్కగా చూసుకుంటున్నానని తెలిపారు. అలాగే తన భర్త ఏసోబు మరో మహిళను వివాహం చేసుకుని, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ..మానసిక రుగ్మత ఉన్న వ్యక్తిగా చిత్రీకరిస్తున్నాడని పోలీసులకు విన్నవించుకున్నారు. ఇక లాలాపేట పోలీసులు బాలిక బ్లెస్సీతో కూడా మాట్లాడగా, ఆమె కూడా ఇదే విషయాన్ని పోలీసులకు తెలియజేసింది. తండ్రితో కలిసి ఉండనని స్పష్టం చేసింది. దీంతో గుంటూరు జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ ాణూూ అనుమతితో 2025 జూన్ 30వ తేదీ ఈ కేసులోతదుపరి చర్యలను నిలిపివేసినట్లు పోలీసులు ప్రకటనలో వివరించారు.ప్రస్తుతం బాలిక తన తల్లితో కలిసి తెలంగాణలో ఉంటోందని వెల్లడించారు. ఏసోబు పోలీసులపై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమన్న గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్.. ఏదైనా వార్తను ప్రచురించే ముందు పోలీసుల నుంచి నిజానిజాలను నిర్ధారించుకోవాలని మీడియా సంస్థలకు సూచించారు.

# గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్?టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్?లోని దావోస్?లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా ఆయన ఫిన్?టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్?తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్?టెక్ హబ్?గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్?మెంట్ సెంటర్?ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్?ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్?పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్?ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్?తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్?గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు. పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్?కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్?లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్?లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న 'స్కేల్ ఏఐ' గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్?తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో 'స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆర్టీఐహెచ్ భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్?పై ఒక ల్యాబ్?ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్?ఫామ్?ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ విజన్?ను ప్రశంసించిన ట్రెవర్, పెట్టుబడి ప్రతిపాదనలను తమ బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని చెప్పారు.

# అక్కడ కఠినం.. ఇక్కడ చోద్యం!

**ఒడిశా నుంచి జిల్లాకు పశువులు**

**ఇచ్ఛాపురం కేంద్రంగా అక్రమ రవాణా**

**సరిహద్దు చెక్‌పోస్టుల మూతతో బరితెగింపు**

**ఈ నెల 20న పురుషోత్తపురం సమీపంలో రైల్వేమార్గం చెంతనే పశువులు తరలిస్తున్న వ్యాన్? పట్టుబడింది. ఒడిశాలోని పితాతొళి గ్రామస్థులు ఆ వ్యాన్?ను వెంటాడి పట్టుకున్నారు. ఆ వ్యాన్?లో అమానుషంగా 18 పశువులను కుక్కి.. తాళ్లతో బంధించి తరలిస్తుండగా అందులో మూడు ఆవులు మృతి చెందాయి.**

**ఒడిశాలో ప్రస్తుతం బీజేపీ అధికారంలో ఉంది. అక్కడ గోసంరక్షణకు సంబంధించి ఆర్ఎస్ఎస్ సంఘాలు, విశ్వహిందూపరిషత్? నడుం బిగించాయి. ఈ క్రమంలో ఒడిశాలో కొనుగోలు చేసి తరలిస్తున్న పశువులను స్థానికులు ఎక్కడికక్కడే అడ్డుకుంటున్నారు. చీకటి బ్లాక్? మాజీ చైర్మన్? కోడలు వాసంతి గోసంరక్షణకు క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఒడిశాలోని గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన పశువులను ఇచ్ఛాపురం తీసుకొస్తుండగా అడ్డుకుని పోలీసులకు అప్పగించారు.**



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21, ఇచ్ఛాపురం, జిల్లాలో పశువుల అక్రమ రవాణాకు ఇచ్ఛాపురం నియోజకవర్గం అడ్డాగా మారింది. ఒడిశా నుంచి పశువులను ఇక్కడికి తెచ్చి.. సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరికొన్నింటిని స్థానికంగానే కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి మండలం కొజ్జిరియా, రాజపురం, తొత్తిడిపుట్టుగ, శిలగాం, నర్తుపుట్టుగ తదితర గ్రామాల నుంచి పశువులు తరలిపోతున్నాయి. ఒడిశాలోని చీకటి, బరంపురం, ముఖరాంపురంతో పాటు మిగతా సంతల్లో రైతుల నుంచి కొంతమంది దళారులు పశువులను కొనుగోలు చేస్తున్నారు. వాటిని జాతీయ రహదారి సమీపంలో ఖాళీ ప్రదేశాల్లో ఒక దగ్గరకు చేర్చుతారు. రాత్రిపూట లారీలు, ఇతర వాహనాల్లో కుక్కి తరలిస్తుంటారు. మరికొందరైతే కంటైనర్లలో రహస్యంగా రవాణా చేస్తున్నారు. సంతలు, కళేబరాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒడిశాలో పశువుల అక్రమ రవాణాపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అందుకే అక్కడ కొనుగోలు చేసి అక్రమ మార్గంలో ఇక్కడకు తెస్తున్నారు. ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, మందస, పలాస పరిధిలోని 20 పైగా ఒడిశా నుంచి వచ్చే సరిహద్దు మార్గాలున్నాయి. ఇచ్ఛాపురంలోని పురుషోత్తపురంలో మాత్రమే పోలీస్?తనిఖీ కేంద్రం ఉంది. ప్రధానంగా ఇచ్ఛాపురం మండలం టి.బరంపురం, పెద్దలక్ష్మీపురం, కొళిగాం, ముచ్చింద్రా మార్గాల గుండా ఒడిశా నుంచి పశువులు ఇచ్ఛాపురం వైపు తెస్తున్నారు. కంచిలి మండలానికి సంబంధించి కేశుపురం, బైరిపురం, సోంపేటలో పిరియాసాయి, కొంగాపూర్? నుంచి బాతుపురం, ఎంజీపురం, పొత్తంగి మీదుగా.. రవాణా చేస్తున్నారు. మందస మండలానికి సంబంధించి తుంబకొండ నుంచి అంబటికంబరం, సింగుపురం మీదుగా పశువులను తీసుకొస్తున్నారు. గతంలో ఈ మార్గాల్లో పోలీస్? చెక్?పోస్టులు ఉండేవి. కానీ కొన్నాళ్ల కిందట వాటిని తొలగించడంతో పశువుల రవాణా ఆగడం లేదు.

కానరాని నిబంధనలు

పశువుల తరలింపు, రవాణాకు అనుమతిపత్రాలు తప్పనిసరి. సుదూర ప్రాంతాలకు వ్యవసాయ పనుల నిమిత్తం, పాడి అవసరాలకు తరలిస్తున్నామని ధ్రువీకరిస్తూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నుంచి అనుమతి తీసుకోవాలి. వాహనాల విషయంలో సైతం నిబంధనలు పాటించాలి. పశువులు ఎక్కడానికి, దిగడానికి వాహనాలు అనువుగా ఉండాలి. గాలి, వెలుతురు ఉండేలా చూడాలి. వైద్య కిట్లు వాహనంలో అందుబాటులో ఉండాలి. సుదూర ప్రాంతాలకు తీసుకెళు_న్నట్టు అయితే పశుగ్రాసం ఉంచాలి. అవి నిల్చునే వెసులబాటు ఉండాలి. కానీ ఈ నిబంధనలేవీ పాటించకుండానే పశువుల అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఒకే వాహనంలో 40 నుంచి 50 పశువులను కుక్కి తరలిస్తున్నారు. దారిపొడవునా కనీసం వాటికి ఆహారం వేయడం లేదు. దీంతో ఆకలికి, దప్పికతో అలమటించే పశువులు మార్గమధ్యంలో మృత్యువాతపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

ఒడిశాలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. అందుకే ఏపీకి తీసుకొచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. ఇంతకంటే మహా పాపం ఉంటుందా? అందుకే మూగజీవాల సంరక్షణకు నడుం బిగించాం. ఒడిశాలో రైతుల వ్యవసాయ అవసరాలకు మాత్రమే పశువులు కొనుగోలుకు అనుమతులు ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తే కుదరదు. ఏపీ ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించాలి.

– వాసంతి, గోసంరక్షణ సంస్థ ప్రతినిధి, పితాతొళి

దృష్టి పెడతాం..

పశువుల అక్రమ రవాణా నియంత్రణపై దృష్టి పెట్టాం. అక్రమంగా రవాణా చేస్తే చర్యలు చేపడతాం. జాతీయ రహదారిపై నిఘా పెంచాం. గ్రామీణ రహదారులపై కూడా తనిఖీలు ముమ్మరం చేస్తాం.

# సినిమా



## శ్రీదేవి తర్వాత అంత అందగత్తె.

ఒకప్పుడు హీరోగా సినిమాలు చేసి మెప్పించారు నటుడు మురళీమోహన్. ఆయన గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు హీరోగా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు మురళీమోహన్. హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన మురళి మోహన్ ఆ తర్వాత సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. హీరోలకు అన్నయ్యగా.. ఆ తర్వాత తండ్రి పాత్రల్లో నటించి మెప్పించారు మురళీ మోహన్. ఇటీవలే ఆయన బాలకృష్ణ నటించిన అఖండ 2లో కనిపించి మెప్పించారు. హీరోగానే కాదు నిర్మాతగానూ సినిమాల్లో రాణించారు మురళీ మోహన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మురళీమోహన్ మాట్లాడుతూ..

దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుతో ఆయనకు మంచి ఆత్మీయ అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్నారు. ఒక రోజు సరదాగా నాగేశ్వరరావు గారు మురళి, సాయంత్రం నువ్వు ఏం తీసుకుంటావు.? అని అడిగారు. అందుకు మురళీ మోహన్ "ఏమీ తీసుకోను" అని బదులిచ్చారట. నాగేశ్వరరావు "అదేమిటయ్యా, బాగా నిద్ర పడుతుందా?" అని ప్రశ్నించగా, మురళీ మోహన్ తనకు నిద్ర బాగా పడుతుందని చెప్పారు. 60 ఏళ్లు దాటిన తర్వాత, నరాలు బలహీనపడతాయని, వాటిని ఉత్తేజపరచడానికి ఏదైనా మంచి డ్రింక్ తీసుకోవాలని, అయితే అది సరాయిలాగా తాగడం కాదని, ఒక మెడిసిన్?లాగా వైన్ లేదా మంచి బ్రాందీని, ఒక పెగ్గు లేదా రెండు పెగ్గులు మాత్రమే తీసుకోవాలని ఏఎన్?ఆర్? సలహా ఇచ్చారని తెలిపారు.

అలాగే సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందమైన హీరోయిన్స్ ఉన్నారని.. అందరిలో శ్రీదేవి చాలా అందమైన హీరోయిన్ అని అన్నారు. ఆమెలా ఎవరు ఉండేవారు కాదు. చాలా మంచి అమ్మాయి. ఆమె తర్వాత అంత అందంగా ఉండే హీరోయిన్ ఎవరు అంటే దీప అనే చెప్పాలి. ఆమె చాలా అందంగా ఉండేది. దీప చిన్నవయసులోనే ఇండస్ట్రీకి వచ్చింది. కానీ ఎప్పుడు షూటింగ్ కు వచ్చిన పక్కనే వాళ్ల అమ్మ కూడా వచ్చే వారు. ఆమె బ్యాగ్ నిండా బిస్కెట్స్, చిరు తిండ్లు తీసుకువచ్చి ఆమెకు తినిపించేది. అది ఒక కారణం అలాగే ఆమెను ముందుగానే హీరోయిన్ చెయ్యాలని స్టెరాయిడ్స్ కూడా ఇచ్చారని అప్పట్లో అనేవారు. దాంతో ఆమె బరువు పెరిగిపోయింది. లేకపోతే అద్భుతమైన నటి ఆమె అని తెలిపారు మురళీమోహన్.





## అల్లం, వెల్లుల్లిని ఫ్రిజ్ లో పెడితే ఏమవుతుంది?

అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయలను ఫ్రిజ్?లో పెట్టొచ్చా..? లేదా అనే దానిపై జనాల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఫ్రిజ్?లో పెట్టడం వల్ల అవి విషపూరితంగా మారతాయనే పుకార్లు కూడా ఉన్నాయి. అయితే, నిపుణుల ప్రకారం, వీటిని ఫ్రిజ్?లో ఉంచడం తప్పనిసరి కాదని అంటున్నారు. రిఫ్రిజిరేటర్ లేని రోజుల్లో కూడా అల్లం, వెల్లుల్లి నెలల తరబడి తాజాగా ఉండేవని చెప్పారు.అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయలలో నీటి శాతం తక్కువగా ఉంటుంది. వైద్యపరంగా, వాటిని నీరు లేని కూరగాయలు అని పిలుస్తారు. ఫ్రిజ్?లోని చలి, తేమ వాటిలోని తేమను ఆకర్షిస్తాయి. దీనివల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. తేమతో కూడిన వాతావరణంలో బాక్టీరియా, శిలీంధ్రాలు త్వరగా పెరుగుతాయి. అందుకే ఫ్రిజ్?లో నిల్వ చేసిన వస్తువులు కొన్నిసార్లు త్వరగా చెడిపోతాయి. అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయలను బుట్టలో, మెష్ బాక్స్?లో లేదా బహిరంగ ప్రదేశంలో నిల్వ చేయడం మంచిదని చెబుతున్నారు.. ఇది రుచి, నాణ్యతను కాపాడుతుంది. మీరు దానిని ఫ్రిజ్?లో ఉంచితే అది విషపూరితం కాదు. కానీ మీరు దానిని తప్పుగా నిల్వ చేస్తే, అది త్వరగా చెడిపోతుంది. కాబట్టి, పొడి ప్రదేశం ఉత్తమం. పైగా ఫ్రిజ్?లోని ఇతర పదార్థాలు కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది. మొత్తం మీద ఎప్పటికప్పుడు అల్లం వెల్లుల్లి పేస్ట్ ని తయారు చేసుకోవడం మంచిది. ఇలా చేస్తే వంట రుచి కూడా సూపర్?గా ఉంటుంది.



## ఇవేవో పిచ్చి మొక్కలు అనుకోని పీకిపారేయకండి..

### ఆ రోగాలకు పవర్‌ఫుల్ దివ్యౌషధం.

మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో రకాల ఔషధ మొక్కలుంటాయి. వాటిల్లో కొన్నింటి గురించే మనకు తెలుసు. మనకు తెలియని ఎన్నో సహజసిద్ధమైన, విలువైన ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉంటాయి. ఆ ఔషధాలు అనేక రకాల అనారోగ్యాలను దూరం చేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అలా.. ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఔషధ వృక్షాలలో నేల ఉసిరి ఒకటి.. ఇది మన ఇళ్లల్లోనే ఉంటుంది.. కానీ.. ఎవ్వరూ దీన్ని పెద్దగా పట్టించుకోరు.. సాధారణంగా నేల నానుకొని, సుమారు ఒక అడుగు ఎత్తుకు మించకుండా పెరిగే ఈ మొక్క.. దీని ఆకులూ, కాయలు ఉసిరికాయలను పోలి ఉంటాయి. అందుకే దీనిని "నేల ఉసిరి" అని పిలుస్తారు. సంస్కృతంలో దీనిని "భూమి ఆమ్లా" అని, అధిక ఆకులు, కాయలు ఉండటం వలన "బహుపత్ర", "బహుఫల" అని కూడా పిలుస్తారు. ఈ మొక్క దాదాపు సంవత్సరం పొడవునా, అన్ని ప్రాంతాలలో లభిస్తుంది.నేల ఉసిరిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరిగాయి. అనేక వ్యాధులకు ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని, ముఖ్యంగా కొన్ని రకాల వైరస్ వ్యాధులను తగ్గించడంలో దీనికి సాటిలేదని నిరూపించబడింది. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వైరస్ల వల్ల కలిగే పచ్చకామెర్లు, హెర్పస్, హెచ్?ఐవి వంటి వైరల్ సమస్యలకు ఇది అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

కామెర్లకు నేల ఉసిరి..

పచ్చకామెర్ల వ్యాధిని తగ్గించడంలో, కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో నేల ఉసిరి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తంలోని బిల్లురుబిన్ స్థాయిలను వేగంగా తగ్గించి, కాలేయాన్ని బలపరిచి, వైరస్లను ఎదుర్కోవడానికి శక్తినిస్తుంది.చర్మ సమస్యలు దూరం..

చర్మ వ్యాధులు దివ్యౌషధం నేల ఉసిరి.. గజ్జి, తామర, దురద వంటి చర్మ సంబంధిత సమస్యలకు నేల ఉసిరి బాహ్య లేపనంగా అద్భుతంగా పనిచేస్తుంది.

మలబద్ధకం నుంచి ఉపశమనం..

నేల ఉసిరి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నేల ఉసిరి దీనికి సులభమైన, ఖర్చులేని పరిష్కారంగా ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నేల ఉసిరి.. ఇది ప్రేగుల కదలికలను మెరుగుపరిచి, సులువుగా మల విసర్జన జరిగేలా చేస్తుంది.

నేల ఉసిరి తీసుకోవడం వల్ల శరీరంలోని విష పదార్థాలు తొలగిపోతాయి.. చర్మం శుభ్రంగా మారి, జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. పరోక్షంగా గుండె జబ్బులు, రక్తనాళాల సమస్యలు, మెదడుకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఇది సహాయపడుతుంది. సాధారణంగా మోషన్ అయ్యేవారు కూడా రక్తశుద్ధికి దీనిని వాడుకోవచ్చు.

ఈ విధంగా నేల ఉసిరిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖర్చు లేకుండా, సమర్థవంతంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.. అయితే.. దీనిని రసంగా లేదా.. పెరుగు, బెల్లం లాంటి మిశ్రమాలలో కలిపి తీసుకోవాలి.. ఇంకా నేల ఉసిరి పొడిని కూడా నీటిలో కలిపి తీసుకోవచ్చు..

అయితే.. ఏమైనా సమస్యలున్నా.. లేకున్నా.. ఉపయోగించే ముందు వైద్య నిపుణులను, అలాగే ఆయుర్వేద నిపుణులను సంప్రదించి తీసుకోవడం ఉత్తమం..

## టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ మార్చేదే లేదన్న ఐసీసీ

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో ఇన్నాళ్ల పాటు బంగ్లాదేశ్ ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలకు ముగింపు పడింది. భారత్?కు వెళ్లి టోర్నీలో ఆడేందుకు నిరాకరిస్తే, బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్?ను టోర్నీలోకి తీసుకునేందుకు ఐసీసీ సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోవడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)కు ఐసీసీ మరో ఒక రోజు మాత్రమే గడువు ఇచ్చింది.

బుధవారం జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. బంగ్లాదేశ్ తన వైఖరి మార్చుకోకుండా భారత్?లో ఆడేందుకు నిరాకరిస్తే, ర్యాంకింగ్స్ ఆధారంగా స్కాట్లాండ్?ను ప్రత్యామ్నాయ జట్టుగా ఎంపిక చేయాలనే ప్రతిపాదనకు మెజార్టీ డైరెక్టర్లు మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న 15 మంది డైరెక్టర్లలో పాకిస్తాన్ మాత్రమే బీసీబీకి మద్దతుగా నిలిచినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశానికి ఐసీసీ చైర్మన్ జై షా సహా అన్ని ఫుల్ మెంబర్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వే, ఐర్లాండ్ తదితర దేశాల కీలక ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశం అనంతరం ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో భారత్?లో బంగ్లాదేశ్ జట్టుకు ఎలాంటి భద్రతా ముప్పు లేదని అన్ని స్వతంత్ర భద్రతా అంచనాలు స్పష్టం చేశాయని పేర్కొంది. ఆటగాళ్లు, అధికారులు, మీడియా ప్రతినిధులు, అభిమానులకు కూడా ప్రమాదం లేదని నివేదికలు తెలిపినట్లు వెల్లడించింది. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ ప్రారంభానికి ఇంత దగ్గరగా షెడ్యూల్ మార్చడం సాధ్యం కాదని ఐసీసీ స్పష్టం చేసింది. భద్రతా కారణాలు లేకుండా మ్యాచ్?లను వేరే దేశానికి మార్చితే, భవిష్యత్తులో ఐసీసీ టోర్నీల నిర్వహణకు ఇబ్బందికరంగా మారుతుందని ఐసీసీ అభిప్రాయపడింది. బీసీబీతో గత కొన్ని వారాలుగా విస్తృతంగా చర్చలు జరిపామని భద్రతా ప్రణాళికలు, హోస్ట్ దేశ హామీలను పూర్తిగా వివరించినప్పటికీ బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని తెలిపింది.

జనవరి 4న బంగ్లాదేశ్ ప్రభుత్వం, బీసీబీ కలిసి భారత్?కు జట్టు పంపబోమని ఐసీసీకి లేఖ రాయడంతో ఈ వివాదం మొదలైంది. ఐపీఎల్ 2026లో కోల్?కతా నైట్ రైడర్స్ జట్టు ముస్తాఫిజుర్ రెహ్మాన్?ను విడుదల చేయాలంటూ బీసీసీఐ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీబీ పేర్కొంది. అయితే ఐసీసీ మాత్రం ఈ అంశానికి వరల్డ్ కప్ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

బంగ్లాదేశ్ తమ గ్రూప్?ను ఐర్లాండ్?తో మార్చి శ్రీలంకలో మ్యాచ్?లు ఆడే అవకాశం ఇవ్వాలని కోరినప్పటికీ ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ప్రస్తుతం బంగ్లాదేశ్ గ్రూప్ సీలో ఉంది. ఫిబ్రవరి 7, 9, 14 తేదీల్లో కోల్?కతాలో, ఫిబ్రవరి 17న ముంబైలో మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీబీ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే టీ20 వరల్డ్ కప్ 2026లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ కనిపించే అవకాశం చాలా ఎక్కువగా మారింది. ఐసీసీ ఇచ్చిన చివరి గడువు తర్వాతే ఈ వివాదానికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశముంది.




## గంభీర్ స్కెచ్?తో రంగంలోకి తుఫాన్ ప్లేయర్..?

టీ20 ప్రపంచ కప్ 2026 కి ముందు, భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మ ఓపెనింగ్ భాగస్వామిని ఖరారు చేసినట్లు సమాచారం. మెగా ఈవెంట్ కోసం జట్టు యాజమాన్యం సెట్ ఓపెనింగ్ కాంబినేషన్?ను కోరుకుంటున్నట్లు ఇది స్పష్టంగా సూచిస్తుంది. అభిషేక్ తోపాటు దూకుడుగా ఆడే ప్లేయర్ బాగా సరిపోతాడని, టాప్ ఆర్డర్?లో స్థిరత్వం, తుఫాన్ ఇన్నింగ్స్ అందించగలడని గంభీర్ విశ్వసిస్తున్నాడని వర్గాలు చెబుతున్నాయి.

ఈ బ్యాట్స్?మన్ 2026 టీ20 ప్రపంచ కప్?లో అభిషేక్ శర్మకు ఓపెనింగ్ భాగస్వామి..!

2026 టీ20 ప్రపంచ కప్?లో నిర్భయమైన ఓపెనింగ్ జోడీని ఏర్పాటు చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆసక్తిగా ఉన్నాడు. కాబట్టి 2026 టీ20 ప్రపంచ కప్?లో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్?ను ప్రారంభిస్తాడని భావిస్తున్నారు. కిషన్ దూకుడు బ్యాటింగ్ శైలి అభిషేక్ దాడి చేసే విధానాన్ని పరిపూర్ణంగా పూర్తి చేస్తుంది. ఈ జంటను ప్రత్యర్థి బౌలర్లకు పీడకలగా మారుస్తుంది. ఇంకా, కిషన్ అద్భుతమైన వికెట్ కీపింగ్ నైపుణ్యాలు జట్టుకు అదనపు సమతుల్యతను అందిస్తాయి. ఈ ఓపెనింగ్ జంట 2026 టీ20 ప్రపంచ కప్?లో భారీ వేదికపై విజయం సాధిస్తే, అది టీమిండియాకు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని అందిస్తుంది. ఎందుకంటే భారీ భాగస్వామ్యం టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ప్రదర్శనకు పునాది వేస్తుంది.

2026 టీ20 ప్రపంచ కప్ కు ముందు బీసీసీఐ షాకింగ్ నిర్ణయం..

ఫిబ్రవరి 7, 2026న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకుంది. దాదాపు రెండు సంవత్సరాల విరామం తర్వాత, వికెట్ కీపర్-బ్యాట్స్?మన్ ఇషాన్ కిషన్ భారత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. దేశీయ క్రికెట్?లో, ముఖ్యంగా సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో అతని స్థిరమైన, ఆకట్టుకునే ప్రదర్శనలకు ప్రతిఫలంగా అతను తిరిగి వచ్చాడు.

రెండేళ్ల తర్వాత ఇషాన్ కిషన్ రీఎంట్రీ..

ఇషాన్ కిషన్ చివరిసారిగా నవంబర్ 28, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్?లో భారతదేశం తరపున ఆడాడు. ఆ తర్వాత అతన్ని జట్టు నుంచి తొలగించారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com